ప్రజాశక్తి

ఆదివారం 7 మే 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పదిలో బాలికలదే పైచేయి

◆ రాష్ట్రంలో విశాఖకు మూడు, అనకాపల్లి జిల్లాకు ఐదో స్థానం ◆ 24లో అల్లూరి సీతారామరాజు జిల్లా

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లా మూడు, అనకాపల్లి జిల్లా ఐదో స్థానంలో నిలవగా, అల్లూరి సీతారామరాజు జిల్లా 24వ స్థానంలో ఉంది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం పదో తరగతి ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో పది పరీక్షలకు హాజరైన 27,447 మందిలో 22,692 (82.68 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ప్రథమ శ్రేణిలో 18,591 మంది, ద్వితీయ శ్రేణిలో 2918 మంది, తృతీయ శ్రేణిలో 1183 మంది విద్యార్థులు పాసయ్యారు. అనకాపల్లి జిల్లాలో పరీక్షలకు హాజరైన 22,151 మందిలో 17,221 (77.74 శాతం) మంది పాసయ్యారు. వీరిలో ప్రథమ శ్రేణిలో 12,906 మంది, ద్వితీయ శ్రేణిలో 3021 మంది, తృతీయ శ్రేణిలో 1294 మంది ఉత్తీర్ణత సాధించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పరీక్షలు రాసిన 10,878 మంది విద్యార్థుల్లో 6680 (61.41 శాతం) మంది పాసయ్యారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

విశాఖ జిల్లాలో బాలురు 14,213 మంది పరీక్షలు రాయగా 11,507 మంది (80.96 శాతం), బాలికలు 13,234 మందికి 11,185 మంది (84.68 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అనకాపల్లి జిల్లాలో బాలురు 11,199 మందికి 8,320 మంది (74.29 శాతం), బాలికలు 10,952 మందికి 8901 మంది (81.27 శాతం), మిగతా 2లో..

595 మార్కులు సాధించిన జాహ్నవి ప్రియ (విశాఖ)

594 మార్కులు సాధించిన కె.హేమశ్రీ (అనకాపల్లి)

నేడు అల్లూరి శత వర్థంతి సభ

హాజరుకానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



ప్రజాశక్తి - కలెక్టరేట్ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నిరంతరాయ విద్యుత్ లక్ష్యం

ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయాలని ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ సంస్థ అధికారులను ఆదేశించారు. విశాఖలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన సంస్థ పరిధిలోని ఐదు సర్కిళ్లకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిగతా 2లో..

మాట్లాడుతున్న పృథ్వీతేజ్

జూన్ 17 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-2

▶ వార్త మెయిన్‌లో..

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

▶ వార్త 2లో..

హుదూద్ బాధితులకు ఇళ్లు మంజూరు చేయాలి

▶ వార్త 3లో..

క్లాప్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న వెంకటరెడ్డి

వేతన సమస్యపై క్లాప్ డ్రైవర్ల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తమకు జిఒ 7 ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించాలంటూ జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన క్లాప్ డ్రైవర్లు శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ లేనందున టపాల్స్ సెక్షన్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు వివక్షత లేకుండా జిఒ 7 ప్రకారం రూ.18500 వేతనం చెల్లించకుండా జివిఎంసి అధికారులు వివక్షత ప్రదర్శిస్తూ రూ.12,500 మాత్రమే క్లాప్ డ్రైవర్లకు చెల్లించడం సరికాదన్నారు. ఆప్కాస్ డ్రైవర్ల మాదిరిగానే క్లాప్ డ్రైవర్లకూ వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మిగతా 2లో..

ఎల్‌జి పాలిమర్స్ మృతులకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మూడేళ్ల క్రితం ఎల్‌జి.పాలిమర్స్ దుర్ఘటనలో మృతిచెందిన వారికి సిఐటియు విశాఖ జిల్లా కమిటీ శ్రద్ధాంజలి ఘటించింది. పాలిమర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆరోగ్య రక్షణ కల్పించాలని సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మద్దిలపాలెం ఆర్‌టిసి బస్‌స్టాండ్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రమాద మృతుల స్థూపం ఏర్పాటు చేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగి నేటికి మూడేళ్లు అవుతున్నా బాధితులకు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాదం జరిగిన వెంటనే ఆఘమేఘాలమీద విశాఖపట్నానికి వచ్చి ఎయిర్‌పోర్టులోనే చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ప్రకటించి వెళ్లిపోయారన్నారు. ప్రమాదంలో గాయపడ్డ ముగ్గురు వారం రోజులలోపే చనిపోతే ఆ కుటుంబాలకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఎల్‌జి పాలిమర్స్‌ను ఆ ప్రాంతం నుంచి తొలగించాలని బాధితులంతా డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీ యాజమాన్యానికి అమ్ముడుపోయి తూతూ మంత్రపు చర్యలు చేపట్టిందన్నారు. ఆర్ఆర్ వెంకటాపురంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. స్టైరైన్ గ్యాస్ పీల్చడం వల్ల అనారోగ్య సమస్యలతో నేటికీ ప్రజలు ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని, సూపర్ స్పెషాలిటీ మిగతా 2లో..

కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు

మొదటి పేజీ తరువాయి..

పదిలో బాలికలదే పైచేయి

అల్లూరి జిల్లాలో బాలురు 5036 మందికి 3087 మంది (61.30 శాతం), బాలికలు 5842 మందికి 3593 మంది (61.50 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ ప్రతిభ కనబరిచారు. అచ్యుతాపురం ఎపి గురుకుల పాఠశాలకు చెందిన కామిరెడ్డి హేమశ్రీ 594 మార్కులు, గిడుతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సింగంపల్లి తనూజ 593 మార్కులు సాధించారు.

ఎల్‌జి పాలిమర్స్ మృతులకు ఘన నివాళి

హస్పిటల్ నిర్మాణం చేపట్టాలని, ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్.జ్యోతీశ్వరరావు, పి.మణి, కెఎం.కుమార్‌మంగళం, జిల్లా కమిటీ సభ్యులు జి.అప్పలరాజు, టి.నూకరాజు, పి.వెంకటరావు, కె.కుమారి, జి.పోలేశ్వరరావు, త్రినాధరావు, జెఆర్.నాయుడు, కిరణ్, రాజు పాల్గొన్నారు.

వేతన సమస్యపై క్లాప్ డ్రైవర్ల అర్ధనగ్న ప్రదర్శన

సంఘం అధ్యక్షుడు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి యు.రాజు, అనిల్ కుమార్, అశోక్, అప్పన్న, రఫీ, సుధాకర్ రాజు, సీర రమణ పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ లక్ష్యం

వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను మెరుగుపరుచుకునేందుకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఫీడర్ వారీగా విద్యుత్ అంతరాయాలను సమీక్షించి వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులకు నిర్దేశిత ప్రామాణిక సమయంలో సేవలందించడంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వినియోగదారుల సమస్యలకు సంబంధించి సర్కిల్, డివిజన్ స్థాయిలో తరచూ సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యుత్ భద్రత అంశాలపై ఎనర్జీ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. లైన్‌మ్యాన్లు, ఎనర్జీ అసిస్టెంట్లు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కొంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ పొదుపు అంశాలపై వినియోగదారులకు కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని, వినియోగదారులు అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎవివి.సూర్య ప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, అచ్చి రవికుమార్, ఒ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, బి.రామచంద్రప్రసాద్, ఎస్.మసిలామణి, ఎం.రామకృష్ణ, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.రవీంద్ర, జనరల్ మేనేజర్లు, ఐదు సర్కిళ్ల ఎస్ఇలు, ఇఇలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శత జయంతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పేదల కోసం పుట్టిన పార్టీ టిడిపి అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఎన్‌టి.రామారావు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. వీటికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎంతోమందికి స్థానం కల్పించిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌తో తాను తొలి నుంచీ కలిసి పని చేశానని గుర్తు చేసుకున్నారు. వైసిపి హయాంలో తన నియోజకవర్గం పరిధిలో 14 వేలు ఓట్లు తీసేసారన్నారు. కార్యకర్తలంతా ఇటువంటి చర్యలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బుద్దా వెంకన్న, పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే పివిజిఆర్.నాయుడు, ఎం.శ్రీ భరత్, దక్షిణ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, ఎస్.కోట ఇన్‌ఛార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చేస్తున్న ప్రచారంలో ప్రజలు భాగస్వాములు కావాలని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డిజిఎం సేల్స్ సి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. సాక్షం - 2023 పేరుతో 'నెట్ జీరో' ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన కల్పించేందుకుగాను శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన వనరుల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో డిజిఎంలు ఎ.సుందర వదన్, కిరణ్ కుమార్, సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ వి.పవన్ కుమార్, హెచ్‌పిసిఎల్ సిబ్బంది, హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, డెలివరీ బాయ్స్, హెచ్‌పి పెట్రోల్ బంక్ సిఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు జివిఎంసి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ శనివారం మేయర్ గొలగాని హరి వెంకటకుమారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున శ్రీ సత్యనారాయణ స్వామి (ఇసుక కొండ) ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ఈ నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న ఘాట్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సకలాభక్తుల ప్రసాదరావు, రామరాజు, సారిపిల్లి రాజు పాల్గొన్నారు.

ఇంకా శంకుస్థాపనలేనా ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలకమైన స్థానం దక్కించుకున్న విశాఖకు రావాల్సిన రీతిలో కంపెనీలు, పరిశ్రమలు రాకపోవడంతో యువత నిరాశ నిస్పృహల్లో జీవిస్తోంది. ఏటా వేల సంఖ్యలో విశాఖలోని విద్యా సంస్థల నుంచి విద్యార్థులు బయటకొచ్చి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ నిరుత్సాహపడుతున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2023లో అడుగుపెట్టడం, అలాగే 2024 ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలూ రంగం సిద్ధం చేసుకుంటుండటం తెలిసిందే. ఈ నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖ, శ్రీకాకుళం, విజయనగరంల్లో పర్యటించి ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే తాను విశాఖ నుంచి పాలన చేస్తానని చెప్పి వెళ్లిన సంగతీ తెలిసిందే. విజయనగరం జిల్లా భోగాపురంలో ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డు ఎయిర్‌పోర్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. విశాఖలోని మధురవాడ ఐటి హిల్ నెంబర్ 4లో అదానీ డేటా సెంటర్‌కు పునాదిరాయి వేశారు. ఈ మొత్తం వ్యవహారంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించినట్లు స్పష్టమవుతోంది. అదీ కూడా ఎయిర్ పోర్టు పూర్తయ్యేసరికి ఐదేళ్లు, అదానీ డేటా సెంటర్ నిర్మాణం అయ్యే సరికి ఆరేళ్లు పట్టొచ్చు. వరుస క్రమంలో ఇలాంటి భారీ ప్రాజెక్టులను చేపట్టి ఉంటే ప్రజలకు కాస్తో కూస్తో రాజకీయ విశ్వాసం వైసిపిపై కలిగేది. కానీ హడావుడి శంకుస్థాపనలతో ముందుకు వెళ్లడంతో ఇదంతా రాజకీయ లబ్ధికోసమేనన్న విమర్శలూ లేకపోలేదు.

గత పాలకుల అడుగు జాడల్లోనే...

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు సమయం పడుతుందంటూ గతంలో అమరావతి విషయంలో చంద్రబాబు ఎలా రాష్ట్ర ప్రజలను నమ్మబలికాడో అదే జగన్ కూడా చేస్తున్నాడంటూ వైసిపి శ్రేణుల్లో సైతం నిరాశలు అలముకుంటున్నాయి. విశాఖకు ప్రాధాన్యత రీత్యా పై ఓవర్‌లు, ఐటి కంపెనీలు అత్యంత అవసరం. అవేవీ ముందుకు కదల్లేదు. అలాగే లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ

జరగకుండా కేంద్ర విధానానికి అడ్డు తగిలేలాగ జగన్ వ్యవహారం లేదన్న అసంతృప్తి కార్మికులు, ప్రజానీకంలో నెలకొంది. మరోవైపు జి-20 సదస్సులు, గ్లోబల్ సమ్మిట్‌ల కోసమైనా విశాఖ నగరంలోని సాగర తీరం కాస్తో కూస్తో అభివృద్ధి విషయంలో జిగేల్‌మనిపించడం ముదావహం. దీనికోసం జివిఎంసి ద్వారా రూ.80 కోట్లకు పైగా ఖర్చులు అంచనాలు వేసి చూపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో జరిగిన జి-20 సదస్సులకు ఒక్క రూపాయి కూడా బిజెపి సర్కారు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించిన పాపాన పోలేదు. జివిఎంసిపై భారం వేసి ఈ నిధులను డైవర్షన్ చేసే పథకం తెరవెనుక జరుగుతోంది. దీంతో మరలా విశాఖ నగర ప్రజానీకంపై పన్నుల భారం తప్పేలా లేదు. రాజకీయంగా చూస్తే విశాఖ నగరంలో పెద్దగా వైసిపి అనుకూల గాలులు ముందునుంచీ లేవు. 2019 ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ సీట్లను తెలుగుదేశం పార్టీ చేజిక్కించుకుంది. ఆయా చోట్ల ఇప్పటికీ వైసిపికి గడ్డుకాలమే.

రాజకీయ నిరుత్సాహం

విశాఖ నగరం, ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నేతలను ప్రజలు పలు తీరున ప్రశ్నిస్తూనే ఉండడంతో నాయకులంతా రాజకీయ దీనావస్థలో పడ్డారన్నది స్పష్టమవుతోంది. సభలు, సమావేశాల సందర్భంగా ప్రభుత్వ పథకాల పంపిణీలతోనే ఎంఎల్‌ఎలు, మంత్రులూ కాలక్షేపం చేసే పరిస్థితి నెలకొంది. ప్రత్యేకించి నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాధించి ఫలానా ప్రాజెక్టు పూర్తిచేశామంటూ ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి నాయకులకు ఉండడం లేదు.. దీంతో భవిష్యత్ రాజకీయంపై భయాందోళనలతో అధిక మంది ముందుకు సాగలేక సాగుతున్నారు. ఇదంతా తమకు అనుకూలంగా మారిపోనుందన్న ఆశల్లో తెలుగుదేశం పార్టీ నేతలు తేలియాడుతున్నారు. ఈ నేపథ్యంలో మొన్నటివరకూ పత్తాలేకుండా పోయిన ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎంఎల్‌ఎ గంటా శ్రీనివాసరావు సైతం తాజాగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాన్ఫరెన్స్‌లు, సమావేశాలు నిర్వహించడం ఆ పార్టీ నేతలకు సైతం ఒక వింతగానే తోస్తోంది. గంటా రాకతో మరో సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు పూర్తిగా నిశ్శబ్దాన్ని పాటించడం ఆ పార్టీలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు డిమాండ్ చేశారు. గత ఏడాది లాభాల్లో నడిచిన కర్మాగారానికి ఈ ఏడాది ఆశించిన మేర లాభాలు రాకపోవడానికి కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరుస్తూ తీసుకున్న చర్యలే కారణమని తెలిపారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే దీక్షలు శనివారానికి 765వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంఘం మద్దిలపాలెం జోన్ నాయకులు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం సొంత గనులు కేటాయించాలన్నారు. దీంతోపాటు తక్షణ సాయంగా రూ.5 వేల కోట్లు కేటాయిస్తే ప్లాంట్‌కు ఊతమిచ్చిన వారవుతారన్నారు. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో బిజెపికి ఎటువంటి పాత్రా లేదన్నారు. రెండేళ్లకుపైగా సాగుతున్న స్టీల్‌ప్లాంట్ రక్షణ పోరాటం ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో ఉధృతమైందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని, ప్రభుత్వ రంగంలోనే దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వి.కృష్ణారావు, కె.కుమారి, జెఆర్.నాయుడు, పోతురాజు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.నూకరాజు, గొలగాని అప్పారావు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి - ఎంవిపి. కాలనీ : సచివాలయ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, అశ్రద్ధ కనబరిచిన వారిపై చర్యలు తీసుకుంటామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె శివాజీ పార్క్ సమీపంలో ఉన్న ఆదర్శనగర్ సచివాలయాలలో తనిఖీలు నిర్వహించారు.

టెన్త్‌లో వన్ వరల్డ్ సత్తా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో లాసన్స్ బే కాలనీ పెదవాల్తేరులోని వన్ వరల్డ్ స్కూల్ మరోసారి అద్భుత ఫలితాలతో విజయభేరి మోగించింది. 59 మంది విద్యార్థుల్లో అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 21 మంది

మోహన్

అరవింద్

సౌజన్య

90 శాతం మార్కులకుపైగా సాధించారు. మొత్తం 600 మార్కులకు సేరా మోహన్ 586, కొచ్చెర్ల అరవింద్ 582, దువ్వ సౌజన్య 581 మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు. 600 మార్కులకు 500పైన సాధించినవారు 31 మంది ఉన్నారు. ఈ స్కూలు విద్యార్థులంతా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. 25 సంవత్సరాలుగా ఈ స్కూలు మంచి ప్రగతితో ముందుకు సాగుతోంది. ఇప్పటికే పలువురు అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది టెన్త్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సమన్వయకర్త ఆదిలక్ష్మి, హెడ్ మిస్ట్రెస్ మెహజబీన్, ఇతర సిబ్బంది అభినందించారు.

PUBLIC NOTICE

This Public Notice is given on the instructions of my Client Sri Arya Somayajula Dattatreya, S/o. Raghuram, D.No. 55-25-25/1, Plot No.21, H.B.Colony, Visakhapatnam District.

That my Client had acquired the below mentioned schedule property under a Regd. Sale Deed No.5681/2020 (Pendurthi-SRO), executed by Sri Phalani Siva Kumar Who is the TITLE Holder of the Sale Deed Doct No:2899/2018. Subsequent Link Documents of above Sale Deed 1840/ 2015 (Pendurthi-SRO), My Client was lost the above Said Link Document i.e Sale Deed No. 1840/2015 (Pendurthi-SRO) during his travelling in Visakhapatnam limits while he was going for Xerox.

Therefore, this Public Notice is issued to all, that anybody has custody of the said lost documents (or) claim, right (or) objection over the schedule property, they shall come forward with documentary proof within FOUR (4) DAYS from the date of this Notice to the undersigned, else it shall be deemed that there are no claims (or) objections over the schedule property and the transaction will be proceeded with.

SCHEDULE

All that vacant site admeasuring 139 Sq.Yds or 116.222 Sq.Mts covered by Sy.No.57/3Part, situated at **Rajayyapeta Village** & Gramapanchayat, Pendurthi Mandal, Registration Sub-District of SRO of Pendurthi, Visakhapatnam District and bounded as follows, **East:** Land belongs to successors of Late Dubba Ramarao in Sy.No.57/1 & 57/3-Part, **South:** 30 feet Road, **West:** Site belongs to Pudi Madhuri, **North:** Site belongs to Chintalapudi Satya Venugopalaraju.

PALAVALASA RAMBABU, Advocate
D.No. 3-196, Adivivaram, Simhachalam
Visakhapatnam-28, **Cell: 9848202060**

హుదూద్ బాధితులకు ఇళ్లు మంజూరు చేయాలి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

ప్రజాశక్తి -గోపాలపట్నం : హుదూద్ తుపాన్ సమయంలో సర్వం కోల్పోయిన నిరుపేదలకు తక్షణమే ఇళ్లు మంజూరుచేయాలని సిపిఎం గోపాలపట్నం డివిజన్ కమిటీ కార్యదర్శి బలివాడ వెంకటరావు డిమాండ్ చేశారు. హుదూద్ తుపాన్ బాధితుల ఆధ్వర్యాన గోపాలపట్నంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి కొమ్మాది సర్వేనెంబర్ 83లో జి ప్లస్ త్రీ పద్ధతిలో ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. ఎనిమిదేళ్లు గడిచినా ఇంకా అవి నిర్మాణ దశలోనే ఉన్నాయని ఎద్దేవాచేశారు. ఇప్పటికే లబ్ధిదారులందరూ రూ.10 వేలు చొప్పున డీడీలు చెల్లించారని తెలిపారు. రాజకీయాలతో జగన్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. దీనిపై వ్యక్తిగతంగా దరఖాస్తులను కలెక్టర్‌కు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీన గోపాలపట్నం సిఐటియు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులు ఇచ్చేందుకు లబ్ధిదారులందరూ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఒమ్మి లక్ష్మి, అంచనాల రమణమ్మ, జీలకర్ర లక్ష్మి, సాడి కొండమ్మ, అప్పికొండ కుసుమకుమారి పాల్గొన్నారు.

8న అప్రెంటీస్ మేళా

ప్రజాశక్తి- కంచరపాలెం: పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) కోర్సులు పూర్తిచేసి అప్రెంటీస్ చేయని వారికోసం కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటిఐలో నరవ ఐటిఐ ఆధ్వర్యాన ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.విజయలక్ష్మి, జోన్ -1 ఉప సంచాలకులు ఆర్‌వి.రమణ తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాలో అన్ని ట్రేడ్లతో పాటు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్ మేళాలో 15కి పైగా ప్రైవేట్ కంపెనీలు పాల్గొని అవకాశం కల్పిస్తాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆ రోజు ఉదయం 9 గంటలకు బయోడేటా, ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

'బాలినేని వియ్యంకుని అక్రమాలపై విచారించాలి'

ప్రజాశక్తి-సీతమ్మధార : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు కొండ భాస్కర్‌రెడ్డిపై విచారణ చేయించి అక్రమ ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసినట్లు నిరూపిస్తానని, నిరూపించలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని చెప్పారు.

కిశోర్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారిగా ఎస్.కిశోర్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు నెల్లూరు జైళ్ళ శాఖ ట్రైనింగ్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించిన కిశోర్‌కుమార్ ప్రమోషన్‌పై విశాఖ కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారిగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన కిశోర్‌కుమార్‌కు కేంద్రకారాగారం అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

బడ్డీల సమస్యపై బాధితుల ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి

ప్రజాశక్తి-కంచరపాలెం : ఆర్ అండ్ బి మర్రిపాలెం ఏరియాలోని ఆర్‌టిఒ కార్యాలయం రోడ్డులో 30 ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి బడ్డీలు, తోపుడు బళ్లను యథాస్థానంలోనే ఉంచాలని కోరుతూ శుక్రవారం రాత్రి 11గంటల నుంచి శనివారం ఉదయం 11గంటల వరకు తొలగించిన ప్రాంతంలో బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి మాట్లాడుతూ, జి 20 సదస్సు నేపథ్యంలో వాటిని తాత్కాలికంగా ఆర్‌టిఎ ఆఫీసులోకి మార్చారని, సదస్సు తర్వాత వాటిని యథాస్థానంలో పెడతామని హామీ ఇచ్చినా నేటికీ మార్చకపోవడం తగదన్నారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, జోనల్ కమిషనర్, పోలీసు అధికారులు అందరూ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. హామీ ఇచ్చిన నాయకులు, అధికారులు స్పందించి సోమవారం నాటికల్లా వారివారి పాత స్థానాల్లో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.నిర్మల, జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-యంత్రాంగం :

సింహాచలం: అడవివరం గ్రంథాలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి నరసింహం తెలిపారు. దీనికోసం అడవివరం ప్రాంతంలో ఉన్న వివిధ పాఠశాలలకు ఆహ్వాన పత్రాలను పంపినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శనివారం విడుదల చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సూర్యకళ తదితరులు

పెందుర్తి: శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు గ్రంథాలయాధికారి బి.సూర్యకళ తెలిపారు. ఈ నెల 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహించనున్న వేసవి విజ్ఞాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యకళ మాట్లాడుతూ, సృజనాత్మకతకు దోహదపడే విజ్ఞాన శిబిరం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పథకంశెట్టి భూలోకరావు, ఆడారి రామకృష్ణ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివాజీపాలెంలో మురుగు నీటి అవస్థలు

పట్టించుకోని పాలకులు, అధికారులు

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జీవీఎంసీ 22వ వార్డు పరిధి శివాజీపాలెంలో ఆరు కుళాయిల కూడలి వద్ద యుజిడి మ్యాన్ హోల్స్ నుంచి వీధుల్లోకి ప్రవహిస్తున్న మురుగు నీటితో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరవై రోజులుగా రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తుండటంతో విపరీతమైన దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెందుతున్నాయి. వార్డు వాలంటీర్‌కు, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని స్థానికులు వాపోతున్నారు. రోజూ వార్డులో తిరుగుతున్న ప్రజాప్రతినిధులకు స్థానికుల అవస్థలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

హామీలను పూర్తి చేశా : నాగిరెడ్డి

ప్రజాశక్తి- గాజువాక : నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేశానని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులకు పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిజిఆర్ నగర్ నుంచి సిద్ధార్థ నగర్ పంపు హౌస్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.19.89 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, వైసిపి నాయకులు కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద, దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ, బోండా గోవిందరాజులు, పిన్నింటి సంతోష్, జెర్రిపోతుల ఈశ్వరరావు, కోమటి రమాదేవి, రామ్‌రెడ్డి, బలిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిల్వ ఉన్న బియ్యంతో విజిలెన్స్, సివిల్‌సప్లై అధికారులు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆరిలోవ : రేషన్ డిపోలో అనధికారికంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఆరిలోవ కాలనీ 358 డిపోను శనివారం విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేశారు. అదనంగా సుమారు 700 కిలోల బియ్యం ఉన్నట్టు గుర్తించారు. అదనంగా నిల్వ ఉన్న బియ్యాన్ని సీజ్ చేసి, డిపో నిర్వాహకునిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ కోటేశ్వరరావు, ఆర్‌ఐ రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న కెకె.రాజు

51వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 51వ వార్డు పరిధి మాధవధార, కళింగనగర్, వుడాకాలనీ క్వార్టర్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, డైరెక్టర్ పైడి శ్రీను, రమేష్, రాయుడు శ్రీను, నూకరాజు, తిరుమలరావు, పైడి ప్రతాప్, రత్నం, దమయంతి, వై.వరలక్ష్మి, రాణి, శ్యామ్, గణేష్, బి.రాజేశ్వరరావు, మైలపల్లి శ్రీను, జి.రామమోహన్ రావు, ఎం. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై తరగతులు

ప్రజాశక్తి -కంచరపాలెం : పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిమిత్తం కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఎన్‌ఎల్‌పి మాస్టర్ ఎస్వీఆర్ నాయుడు శనివారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెవి రమణ, బివి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌విఆర్.నాయుడు

పదో తరగతి ఫలితాల్లో విజయకేతనం

విద్యార్థులతో విజ్ఞాన్ ప్రిన్సిపల్ పర్వీన్

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయఢంకా మోగించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోనూ అధిక శాతం మంది 500కు పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు.

మధురవాడ : మారికవలసలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నుంచి 74 మంది విద్యార్థులు హాజరు కాగా 59 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ ఎల్.శివప్రసాద్ తెలిపారు. 42 మంది ప్రథమ శ్రేణి సాధించినట్లు పేర్కొన్నారు. కె.సాయికుమార్ 529 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు.

ఎండాడ ప్రభుత్వ పాఠశాలలో 63 మంది పరీక్షకు హాజరు కాగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. సునీల్‌శర్మ కాలనీ (వాంబే)లో 52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ తెలిపారు. శీరపు కావ్య 562 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 34మందికి గాను 28 మంది ప్రథమ, ఆరుగురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీ ర్ణులయ్యారు. 9 మంది 500 మార్కులు దాటి సాధించారు. కనకల జాహ్నవి (575) సాధించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. కందివలస ప్రసన్న కుమారి (591), పద్మ సహస్ర (577), పి.వాసు (559) సాధించారు. చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 126 మందికి 104 మంది ఉత్తీర్ణత సాధించారు. బోర త్రిలోక్ (585), కెవివి.కార్తీక్ (579), ఇ.శ్యామలరావు (557) సాధించారు. భీమిలి మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కాళ్ళ జ్ఞానేశ్వరి 582 మార్కులు సాధించారు.

సింహాచలం: సింహాచలంలో ఉన్న ఎంజెపిఎపి బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 96.64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. 149 మంది విద్యార్థులు హాజరుకాగా 144 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. 128 మంది ప్రథమ శ్రేణిలో, 12 మంది ద్వితీయ శ్రేణిలో, నలుగురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 50 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారని ప్రిన్సిపల్ చెప్పారు. జి.జ్ఞానేందర్ సాధించారు. 580 మార్కులు పైబడి 16 మంది, 550 మార్కులపైన 112 మంది, 520 మార్కులపైన 163 మంది, 500 మార్కులపైన 180 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు

ఆరిలోవ : ఆరిలోవ తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 45 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 13 మందికి 500 మార్కులు దాటాయి. కె.శ్రావణి 569 మార్కులు మొదటిస్థానం, యేగిరెడ్డి మౌనిక 563 మార్కులతో రెండో స్థానం, రావాడ పురంధేశ్వరి 554 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. 357 మంది పరీక్షకు హాజరుకాగా 162 మంది ఉత్తీర్ణులయ్యారు.

శ్రీకృష్ణాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. 76 మందికి 55 మంది ఉత్తీర్ణులయ్యారు. బండారు దేముడుబాబు 516 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు.

జివిఎంసి 10వ వార్డు పరిధి ఆదర్శనగర్‌లోని శ్రీకృష్ణా గ్రామర్ స్కూలు విద్యార్థులు 570 మార్కులకు పైగా 15 మంది, 550 మార్కులకు పైగా 37 మంది, 500 మార్కులకు పైగా 78 మంది సాధించారు. పి.జాహ్నవి, ఎ.తేజశ్వనిలకు 584 మార్కులు, జి.మానస 583, కమల బాషిని 581 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూలు కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మునికృష్ణ, విజయ్‌లు అభినందనలు తెలిపారు.

ఆనందపురం : పదో తరగతి ఫలితాల్లో మండలంలో 67శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ ఎస్ఎస్.పద్మావతి తెలిపారు. మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాలలో 796 మంది పరీక్షలు రాయగా 534 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల నుంచి భారతి 588 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో, రేవతి 585 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. గొట్టిపల్లి హైస్కూల్ నుంచి కె.హరిత 566, ఆనందపురం హైస్కూల్ నుంచి లంక మధుప్రియ 564 మార్కులు సాధించారు. బోయపాలెం హై స్కూల్‌కు చెందిన జె.చాందిని 554 మార్కులు సాధించారు.

న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ శ్యామ్ మాత్యుష్ తెలిపారు. హేమలత 569, టి.హిందు 516, వి.సూర్య 488, అరుణ్ కుమార్ 482, ఇ.హన్సిక 479, సిహెచ్ నవీన్ 475, డి.ప్రసన్న 473, డి.దుర్గ 465 మార్కులు సాధించారని తెలిపారు.

గాజువాక : గాజువాక జోగవానిపాలెంలోని విజ్ఞాన్ హై స్కూల్లో జ్ఞానేశ్వరి 585, డి.రేష్మ 571, అరిఫా హుస్సేన్ 556, సానియా టాబుసన్ 566, హర్షిత్ 555 మార్కులు సాధించారు. 500కుపైగా మార్కులు 20 మంది సాధించినట్లు ప్రిన్సిపల్ పర్వీన్ తెలిపారు. విద్యార్థులను ఆమె అభినందించారు.

పద్మనాభం : మండలంలోని పద్మనాభం కెజిబివి పాఠశాలలో శతశాతం ఉతీర్ణత సాధించినట్లు ప్రత్యేకాధికారి కె.లిలీ తెలిపారు.

ఎస్ఎఫ్ఎస్‌లో శతశాతం ఉత్తీర్ణత

గాజువాక : గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మల్లెల జోజి తెలిపారు. గుమ్మడి వెంకట శ్రీసాయి వంశీ (587), కొయ్య మాల్యశ్రీ (578), గుమ్మడి కౌసల్‌కు 577 మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు. 550కిపైగా మార్కులు 37 మంది సాధించినట్లు తెలిపారు. 500కు పైగామార్కులు సాధించిన వారిలో 96 మంది ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు.

సాయి వంశీ (587)

కొయ్య మాల్యశ్రీ (578)

గుమ్మడి కౌసల్ (577)

36 మంది పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. 568 మార్కులతో కె జశ్వతి, 546 మార్కులతో ఎం.ధనలక్ష్మి మొదటి రెండు స్థానాల్లో నిలిచారని తెలిపారు. 500 మార్కులకుపైబడి 8 మంది, 400 మార్కులకుపైబడి 22 మంది, 300 మార్కులకు పైబడి ఆరుగురు సాధించారని పేర్కొన్నారు.

బి.సాయికుమార్ 564 మార్కులతో మండలంలో రెండవ స్థానంలో నిలిచాడు. మద్ది గ్రామంలోని ఒంసాయి స్కూల్ నుంచి నలుగురు హాజరుకాగా ఇద్దరు ఉత్తీర్ణులయ్యారు. ఐనాడ గ్రామానికి చెందిన వాణీ సంతోష్ స్కూల్ నుంచి 23 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. పి గిరివర్ధన్ 561 మార్కులు సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచారు.

మండలంలోని అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 38 మంది పరీక్షకు హాజరుకాగా 37 ఉత్తీర్ణులయ్యారు. లోకవరపు హరిత 545 మార్కులు సాదించింది. బిఆర్.తాళ్లవలస స్కూల్ నుంచి 80 మంది హాజరుకాగా 73 మంది ఉత్తీర్ణులయ్యారు. చందక జ్యోతి 557 మార్కులు సాధించారు. గంధవరం స్కూల్ నుంచి 34 మందికి 30 ఉత్తీర్ణులయ్యారు. పి.తనికెల 532 మార్కులు సాధించారు. మద్ది స్కూల్‌లో 29 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారు. కాళ్ల సాయిలక్ష్మి 526 మార్కులు సాధించారు. పద్మనాభం స్కూలో 54 మందికి 45 మంది ఉత్తీర్ణులయ్యారు. రామిన్ని అంజిలి 547 మార్కులు సాధించారు. రెడ్డిపల్లి స్కూల్లో 81 మందికి 75 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆర్.శ్రావణి 535 మార్కులు సాధించారు. రేవిడి స్కూల్ నుంచి 73 మందికి 66 మంది ఉత్తీర్ణులయ్యారు. విజయానందపురం స్కూల్లో 32 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.కార్తిక 536 మార్కులు సాధించారు.

బోర తిలక్ (585)
(చిట్టివలస)

జామి కల్పన (591)
(భీమిలిగురుకుల పాఠశాల)

శీరపు కావ్య(562)
(మధురవాడ వాంబే కాలనీ)

సాయికుమార్ (529)
(మారికవలస గురుకులం)

శ్రీసాయిచందన తనిష్క
(591) సింహాచలం

కె.ప్రసన్న కుమారి (591)
సెంట్ ఆన్స్ (భీమిలి)

కెవివి.కార్తీక్ (579)
చిట్టివలస

పేర్కొన్నారు.

భీమునిపట్నం : మండలం మొత్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1181మంది హాజరవ్వగా 921మంది (77.98) ఉత్తీర్ణులయ్యారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు 1159 మందికి 1113మంది (96.03 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 2340మందికి 2034 మంది (86.92 శాతం) మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యా శాఖాధికారి కెవి.బాలామణి తెలిపారు. ఎపి గురుకుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. జామి కల్పన 591 మార్కులతో ప్రథమ శ్రేణిలో నిలిచింది. మూనూరు తేజశ్రీ (588), శీరంరెడ్డి సౌజన్య, కోంద్రు నిహారిక, కన్నూరి సాయి ముగ్గురూ 586 మార్కులు చొప్పున సాధించారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.కౌశల్య (485), కుప్పిలి ఆకాష్ (474), టి.రవిచంద్ (473) సాధించారు. కెజెబివిలో 558 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

అడవివారం జిల్లా పరిషత్ హైస్కూల్లో 61 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శరణం దీపిక (521) మార్కులు సాధించింది. దేవస్థానం సంస్కృత పాఠశాల విద్యార్థులు 40 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించారు. 35 మంది ప్రథమ శ్రేణిలోనూ, నలుగురు ద్వితీయ శ్రేణిలో నిలిచారు. దీపిక 526 మార్కులు సాధించినట్లు దేవస్థానం ప్రిన్సిపల్ తెలిపారు.

గోపాలపట్నం బాలాజీ స్కూల్ విద్యార్థి నిట్ట శ్రీసాయి చందన తనిష్క 591 మార్కులు సాధించింది.

తగరపువలస : సంగివలసలోని శశి విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ తెలిపారు. వానపల్లి జాహ్నవిప్రియ (595), యా ళ్ల జాగృతి (593), దత్తి కృష్ణంనాయుడు (591), గొంప రక్షితశ్రీ (590) మార్కులు

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి జ్ఞానజ్యోతి ప్రయవేటు పాఠశాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం మనోజ్‌శాస్త్రి 547, జి.ఉదయకిణ్ 546 మార్కులు సాధించారు. కృష్ణాపురం పంచాయతీలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల 574 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. పద్మనాభంలో ఉన్న గోస్తనీ స్కూల్ విద్యార్థులు 59 మందికి 58 మంది ఉత్తీర్ణులయ్యారు.

శశి స్కూల్ విద్యార్థులు

జాగృతి (598)

దత్తి కృష్ణంనాయుడు (591)

గొంప రక్షితశ్రీ (590)

శ్రీ చైతన్య సంచలనం

విశాఖపట్నం : పదో తరగతి పరీక్ష ఫలితాలలోశ్రీ చైతన్యకు చెందిన ముగ్గురు విద్యార్థులు 597 మార్కులు సాధించారని సంస్థ చైర్మన్ బిఎస్.రావు తెలిపారు. శ్రీ చైతన్య ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు విద్యార్థులు 595మార్కులు, పదిమంది విద్యార్థులు 594 మార్కులు, 87 మంది 590కి పైగా, 1837 మంది 540 మార్కులకు పైగా సాధించారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య స్కూల్ వైజాగ్ జోన్ రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయిలో ప్రతిభ కనపరిచిందని తెలిపారు.

ఎన్.యశస్వి భరధ్వాజ్ (595)

ఎమ్.చరణ్ తేజ (595)

వి.సత్యసాయి లోకేష్ (595)

ఎమ్.హర్షిత (594)

ఎమ్.సత్యసాయి హర్ష (594)

టెన్త్‌లో సత్తా చాటిన విద్యార్థులు

దోసూరు హన్సిత, జాహ్నవి, మహాలక్ష్మి

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

2022-23 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల కింద ఉన్న పాఠశాలల విద్యార్థులు తమ సత్తా సాటారు. మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను 5వ స్థానంలో నిలబెట్టారు.

అనకాపల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్, జీవీఎంసీ ఉన్నత పాఠశాలలకు చెందిన బాలికలు అత్యధిక మార్కులు సాధించారు. జీవీఎంసీ పరిధిలో 6 పాఠశాలల నుండి 450 మంది పరీక్షలు రాయగా, 326 మంది ఉత్తీర్ణులయ్యారు. పట్టణ బాలికల పాఠశాలకు చెందిన దోసూరు హన్సిత 587 మార్కులతో పట్టణ టాపర్‌గా నిలిచారు. గాంధీనగరం పాఠశాలకు చెందిన సిహెచ్.రేణుక అమృత 582, మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన ఎన్ఎస్ఎస్.పవన్‌రాజ్ 553, గవరపాలెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన దొడ్డి లహరి 546, భీముని గుమ్మం అంబేద్కర్ స్కూల్‌కి చెందిన పి.గాయత్రీ లక్ష్మి 449 మార్కులు సాధించారు. 11 జెడ్‌పి పాఠశాలల నుండి 775 మంది విద్యార్థులకు గాను 551 మంది ఉత్తీర్ణులయ్యారు. సీతానగరం పాఠశాలకు చెందిన ఎస్-ఎస్ఎస్ జాహ్నవి 580 మార్కులతో మండల టాపరుగా నిలిచింది. తుమ్మపాల పిఎంవి ప్రణీత 559, దిబ్బపాలెం ఎస్.యోగేంద్ర 559, మామిడిపాలెం సురభి యామిని 550, కె.కొప్పాక బోయిడపు ప్రణీత్ 543, మార్టూరు పెద్దాడ లావణ్య 531, కూండ్రం సేనాపతి తరుణ్ 531, మర్రిపాలెం గొర్లి మౌనిక 526, కొండు పాలెం అక్కిరెడ్డి శృతి 519, చింత నిప్పుల అగ్రహారం ఎస్‌కె దూర్వాస 513, తారకరామ కాలనీ ఆర్ శిరీష 474 మార్కులు సాధించారు. ఎఎంఎఎ ఎయిడెడ్ పాఠశాలలో 179 మందికి 145 మంది ఉత్తీర్ణత సాధించారు. అల్లు భానుశ్రీ 547 మార్కులు సాధించారు. గురుకుల పాఠశాల నుంచి 59 మందికిగాను 57 మంది పాసయ్యారు. బి.జయదేవ్ 577 మార్కులు సాధించారు. స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో చదివిన తుమ్మపాలకు చెందిన పంచదార్ల మహాలక్ష్మి 585 మార్కులు సాధించింది. ఆమె తండ్రి పంచదార్ల కన్నారావు తుమ్మపాల ఎంపీటీసీ సభ్యులుగా కొనసాగుతున్నారు.

సబ్బవరం : మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 959 మంది పరీక్ష రాయగా, 814 మంది పాసై 84.88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్.అప్పలరాజు తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో 572 మందికి 438 మంది, ప్రైవేట్ పాఠశాలలో 387 మందికి 376 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 125 మందికి 92 మంది పాస్ కాగా, ఎ.దేవానంద స్వామి 559 మార్కులు, డి.లహరి 550 సాధించారు. గురుకులంలో 70 మందికి 60 మంది పాసయ్యారు. రావాడ ఈక్షిత్ 543 మార్కులు సాధించాడు. కెజిబివిలో 39 మందికి 32 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆరిపాక జెడ్‌పి హైస్కూల్‌లో 107 మందికి 77 పాసయ్యారు. డి.పుష్పాంజలి 570, పి.వర్షిత 565, ఎన్.ఆంటోని 561 సాధించారు. రావలమ్మపాలెం జెడ్‌ప్ హైస్కూల్‌లో 78 మందికి 65 మంది, మల్లు నాయుడు పాలెం జెడ్‌పి హైస్కూల్‌లో 69 మంది 51 మంది, నంగినారపాడు జెడ్‌పి హైస్కూల్‌లో 99 మందికి 63 మంది, తవ్వవానిపాలెం జెడ్‌పి హైస్కూల్‌లో 20 మంది 14 మంది ఉత్తీర్ణత సాధించారు.

చోడవరం : చోడవరం జెడ్పీ బాలికల స్కూల్‌లో 89 మంది పరీక్షలు రాయగా, 72 మంది పాసయ్యారు. జుత్తాడలో 40 మందికి 36, గౌరీపట్నంలో 29 మందికి 22, నరసాపురం కేజీబీవిలో 41 మంది 34, పిఎస్‌పేట జెడ్పీహెచ్‌లో 56 మందికి 43, లక్కవరం జెడ్పీహెచ్‌లో 61మందికి 50, జన్నవరంలో 45 మందికి 37, గోవాడలో 96 మదికి 79, దుడ్డుపాలెంలో 26 మందికి 18, గవరవరంలో 41 మందికి 32, చోడవరం గురుకులంలో 36 మందికి 30, చోడవరం హైస్కూల్‌లో 92 మందికి 56, ముద్దుట్టిలో8 43 మందికి 38 మంది ఉత్తీర్ణులయ్యారు.

దేవరాపల్లి : మండలంలోని 11 ప్రభుత్వ, రెండు ప్రైవేటు పాఠశాలల నుండి 426 మంది పది పరీక్షలు రాయగా 411 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ సిహెచ్.రవీంద్రబాబు తెలిపారు. వేచలం జెడ్‌పిహెచ్‌కు చెందిన ఆర్.మౌళి 584 మార్కులు, తెనుగుపూడి గురుకులానికి చెందిన జి.మనోహర్ 578, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సందీప్ 578, కెజిబివికి చెందిన ఎస్.వెంకటలక్ష్మి 565, ఎ.కొత్తపల్లి జెడ్‌పిహెచ్‌కు చెందిన గంటా షర్మిల 549 సాధించారు. ఎ.కొత్తపల్లిలో శతశాతం ఉత్తీర్ణత సాధించి, 500 పైబడిన మార్కులు ఐదుగురు తెచ్చుకున్నారని పాఠశాల హెచ్‌ఎం వై.స్వర్ణలత తెలిపారు.

బుచ్చయ్యపేట : మండలంలోని సీతయ్యపేట ఉన్నత పాఠశాలలో 105 మంది పరీక్షలు రాయగా, 84 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 53 మంది ప్రథమ శ్రేణిలో పాసయ్యారు. కె.రాజులమ్మ 553 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం ఏవి.జగన్నాథరావు తెలిపారు. దిబిడి జెడ్‌పిహెచ్‌లో 134 మందికి 82 మంది ఉత్తీర్ణత సాధించగా, వీరిలో 40 ప్రథమ శ్రేణిలో పాసయ్యారు. జి భవాని 540 సాధించినట్లు హెచ్‌ఎం బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు. బుచ్చయ్యపేట జాజిమొగ్గలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 22 మందికి 21 మంది ప్రథమ శ్రేణులో, ఒకరు ద్వితీయ శ్రేణిలో ఉత్తర్నత సాధించినట్లు ప్రిన్సిపాల్ జాజిమొగ్గలు శ్రీను తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన సుంకర నవీన్ 568, మార్కులు, తూరుబిల్లి పూజిత 567 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

నవీన్

పూజిత

కె.కోటపాడు : మండలంలోని ఏడు జెడ్‌పిహెచ్, ఒక కెజిబివి, నాలుగు ప్రైవేటు పాఠశాలల్లో 522 మంది పరీక్షలు రాయగా, 489 మంది పాసై 93.68 శాతం ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ మధు మూర్తి తెలిపారు. వేణు విద్యానికేతన్, సూర్య బాసర పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా, వేణు విద్యానికేతన్ విద్యార్థి గుంటుబోయిన వెంకటేష్ 573 మార్కులతో మండల టాపర్‌గా, పాతవలస, కొరువాడ జెడ్‌పిహెచ్‌లకు చెందిన పొంతపల్లి తిరుమల, జి.నాని 570 మార్కులతో ద్వితీయ స్థానం, చౌడువాడ పాఠశాలకు చెందిన ఆడారి కుసుమ 569 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

పరవాడ : మండలంలోని తానం గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.నిక్సిత 586 మార్కులతో ప్రథమ స్థానం, పెదముషిడివాడ జెడ్‌పిహెచ్‌కు ఎస్.తేజస్విని 581 మార్కులతో ద్వితీయ స్థానం, లంకెలపాలెం జెడ్పీహెచ్ చెందిన జి గీత చరణ్ 574 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మండలం మొత్తం 78.072 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సునీత తెలిపారు.

కశింకోట : మండలంలోని త్యేగాడ కెజిబివి విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 78శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ డి చంద్రకళ తెలిపారు. 37 మంది పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించారని, ఎల్లపు ధరణి సంతోషి 536 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు.

ధరణి సంతోషి

ప్రశాంతి నికేతన్ ప్రభంజనం

అనకాపల్లి : అనకాపల్లి ప్రశాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. ఈ పాఠశాలకు చెందిన ఎం.శ్రీవల్లి 574 మార్కులు, డి.లోహిత్ 573, బి.శరత్ 572 మార్కులు సాధించారు. వీరితో పాటు 500 పైబడి మార్కులు సాధించిన 39 మందిని స్కూల్ కరస్పాండెంట్ డివి.శ్రీనివాసరావు, అగనంపూడి బ్రాంచ్ కరస్పాండెంట్ డి చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ బి.వరాహ త్రివేణి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాసరావు

గాయత్రి విద్యార్థుల ప్రతిభ

కశింకోట : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని తాళ్ళపాలెం గాయత్రి పాఠశాలకు చెందిన కాలెపు తేజస్విని 583 మార్కులు, డి.దుర్గా చైతన్య 577, జి.దివ్య 573 మార్కులు సాధించారు వీరిని పాఠశాల కరస్పాండెంట్ కుమార్, స్కూల్ ప్రతినిధి ఐయినాల అప్పారావు, ప్రిన్సిపాల్ నగేష్ అభినందించారు.

తేజస్విని, దుర్గా చైతన్య, జి.దివ్య

సెయింట్ జాన్స్‌లో 47 మంది ఉత్తీర్ణత

కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్‌లో 10వ తరగతిలో 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబొల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్ పాల్గొన్నారు.

విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విజయకేతనం

చోడవరం : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చోడవరం విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. ఎల్లపు అశ్వినిశ్రీ 588 మార్కులు, సీరం రెడ్డి జాహ్నవి 587, ఇవి వెంకట సోనాలి 586 మార్కులు సాధించారు. 142 మందికి గాను 35 మంది 550 పైబడి మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఎంఎంకె రాజు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు అభినందించారు.

ఎల్లపు అశ్వినిశ్రీ, సీరంరెడ్డి జాహ్నవి, ఇవి.సోనాలి,

వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

వరి రైతుల్లో ఆందోళన

- తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టని ప్రభుత్వం
- మొలకెత్తిన వరి పనలు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

తుఫాన్ నేపథ్యంలో కురిసిన వర్షానికి వరి పంట తడిసిపోయి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఆదుకుంటుందని మాటలు అడియాసలే అవుతున్నాయి. ప్రతి గింజ కొనుగోలు చేస్తామంటున్న పాలకులు మాటలకు, చర్యలకు పొంతన ఉండటం లేదని రైతులు వాపోతున్నారు. ఐదు రోజుల క్రితం కురిసిన వర్షాలకు మండలంలోని చిన్నప్పన్నపాలెం, వడ్డాది, పోలేపల్లి, విజయరామరాజుపేట, బన్నవోలు, గౌరీపట్నం తదితర గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల్లో వరి పంట తడిసిపోయింది. కోసిన పంట నీటమునగడంతో రైతులు కూలీలను పెట్టి ఒడ్డుకు తెచ్చి ధాన్యాన్ని నూర్చారు. నూర్చిన ధాన్యాన్ని గత రెండు రోజులుగా పొలాల్లోనూ, కల్లాలలోనూ ఆరబెట్టారు. ఒకవైపు ఎండ మరొకవైపు వర్షం చినుకులతో ప్రతిక్షణం ఆందోళనతో ధాన్యాన్ని ఎండబెట్టారు. కానీ అధికారులు రైతుల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం పలువురు రైతులు పొలాల్లో వరి పంటను కోస్తూ, వరి నూర్పిడి యంత్రాల ద్వారాగా వెంటవెంటనే నూర్చుతున్నారు. ఒకవైపు తడిసిన పనలు మొలకెత్తుతున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం 60 ఎకరాలకు పైగా రైతులు కోసిన పంట నూర్చి అమ్మకానికి సిద్ధంగా ఉంది. అధికారులు కనీసం పట్టించుకోవటం లేదని చిన్నప్పన్నపాలెంకు చెందిన రైతులు పోతు అప్పారావు, కొల్లివలస నాగరాజు, కుర్చీల నానాజీ, సకల అర్జున, దొండ వెంకటరమణ తదితరులు తెలిపారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకుడు నాయినబాబు

వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కె.కోటపాడు : ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు పంటల దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయిని బాబు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ వర్షాల వలన నువ్వులు, వేరుశనగ, వరి, మొక్కజొన్న, కూరగాయలు, మిర్చి తదితర పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. అలాగే వైయస్సార్ పశు నష్ట పరిహారం పథకం 19 నెలలుగా రైతులకు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ, ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, కెవిపిఎస్ జిల్లా నాయకులు గాడి ప్రసాదు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పైలా శ్రీను ఆర్థిక సహాయంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని శనివారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చుక్క నాగు మజ్జిగ పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జూన్ నెల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు రికార్డులతో వేరొకరి పేరు మీద భూమి

- సిపిఎం ఆధ్వర్యాన బాధితుల ఆందోళన
- తహశీల్దారు, రెవెన్యూ సిబ్బందిపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని గౌరీపట్నం గ్రామంలో సర్వే నెంబర్ 84-1బి, సర్వేనెంబర్ 117లో కోన కన్నాపాత్రుడికి చెందిన 77 సెంట్లు భూమిని రెవెన్యూ అధికారులు తప్పుడు రికార్డులు సృష్టించి అదే గ్రామానికి చెందిన తోట వెంకట సత్యవతికి కట్టబెట్టడంపై సిపిఎం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ తప్పుడు రికార్డులు సృష్టించి భూమిని వేరొకరికి కట్టబెట్టిన రెవెన్యూ సిబ్బందిపైనా, సహకరించిన తహశీల్దారుపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులు కన్నాపాత్రుడు, నూకన్నపాత్రుడు మాట్లాడుతూ ఈ విషయంపై అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోకుండా తమ భూమిని మరొకరు పేరుపై ఆన్లైన్ రికార్డు నమోదు చేస్తున్నారని వాపోయారు. వెంటనే తమ భూమిని తమ పేరుతో ఆన్‌లైన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ దేముడు నాయుడు, ఎస్‌వి.నాయుడు, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, బాధితులు

20లోగా అక్రిడిటేషన్లకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-అనకాపల్లి

2023-24 సంవత్సరాలకు అనకాపల్లి జిల్లాలోని పాత్రికేయులు అక్రిడిటేషన్‌కు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రవి పఠాన్‌శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్, న్యూస్ ఏజెన్సీ జర్నలిస్టులు అందరూ శుక్రవారం నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జర్నలిస్టులు సమాచారశాఖ ఆన్లైన్ వెబ్ సైట్ http://www.ipr.ap.gov.in లో వారికి సంబంధించిన వివరాలను అప్‌లోడ్ చేసుకొని, ఆ తదుపరి ప్రింట్ డాక్యుమెంట్ కాపీలను, జత పరచిన పత్రతాలతో దరఖాస్తు, ఆధార్ కార్డ్ నకలు ప్రతిని అనకాపల్లి సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఆన్లైన్‌లో జత పరచవలసిన డాక్యుమెంట్లను పీడీఎఫ్ ఫార్మెట్లో, ఫోటోను జెపిజి, సిగ్నేచరును పిఎన్‌జి ఫార్మెట్‌లో అప్లోడ్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హత గల పాత్రికేయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

భూ ఆక్రమణపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

కొత్తూరు మేజర్ పంచాయితీలో యర్ర చెరువు భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. గురువారం ఎర్ర చెరువును పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలను బేఖాతర చేస్తూ అభివృద్ధి పేరుతో అనకాపల్లి జిల్లా తుమ్మపాల రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 613/2, 16.77 ఎకరాల (యర్రా చెరువులో) ఎలాంటి రెవెన్యూ, ఇరిగేషన్ అనుమతులు లేకుండా, వాకింగ్ ట్రాక్ పేరుతో రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, పనులకు శంకుస్థాపన చేయడం దారుణమన్నారు. తక్షణమే పనులు నిలిపివేయాలని దొరబాబు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వియ్యపు రాజు, కోన లక్ష్మణ్, కోరిబిల్లి శంకర్రావు, నరాల శెట్టి సత్యనారాయణ, సాయి లక్ష్మణ్, కొల్లి సత్య రావు, రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఏటిఎం ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు

ప్రజాశక్తి-కశింకోట : మైక్రో ఏటీఎమ్ ద్వారా పాస్ పుస్తకం ప్రింటింగ్ సేవలు అనకాపల్లి రీజియన్ నర్సింగబల్లి బ్రాంచ్‌లో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సేవలను జిల్లా ఎల్‌డిఎమ్ సత్యంనారాయణ, ఏపీజీవిబి అడ్మిన్ టి.ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపి గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, బాషా, సన్యాసి రావు, ఐరిక్స్ టెక్నాలజీ సంస్థ స్టేట్ ఇంఛార్జి చిరంజీవి, హెడ్ సంతోష్ ఛానల్ మేనేజర్స్ నాగేశ్వరరావు, రామకృష్ణ, రమణ, బిడిఎం రాజీవ్, బ్యాంక్ మిత్ర లక్ష్మి తనూజ పాల్గొన్నారు.

తెలుగు యువత ఆధ్వర్యాన ర్యాలీ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : జగన్ రెడ్డి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక డ్రగ్స్‌కు బానిసలుగా మారిపోతున్నారని, సైకో ప్రభుత్వాన్ని పారద్రోలాలని కోరుతూ మండల కేంద్రంలో శనివారం మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మద్యం వద్దు... జాబు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, నాయకులు గోకివాడ కోటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు సిరిగిరి శెట్టి శ్రీరామమూర్తి, సేనాపతి మణికంఠ, దొంకిన అప్పలనాయుడు, సాయం శేషు, ముచ్చకర్ల తాతీలు,వి య్యపు అప్పారావు, గోన్నాబత్తుల శ్రీనివాసరావు, ద్వారపురెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్ చిత్ర బృందం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలను స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్ చిత్ర బృందం శనివారం సందర్శించింది. విద్యార్థులతో పరిచయం పెంచుకున్నారు. చిత్రం యొక్క పాటలను వినిపించారు. చిత్రం నేరుగా థియేటరుకు వెళ్లి చూడాలని విద్యార్థులను కోరారు. చిత్రం యొక్క టీజర్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్రం డైరెక్టర్ రవి ప్రకాష్ బోడపాటి, హీరో నిహాల్, హీరోయిన్ దృషిక పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపల్ చల్ల నరసింహం మాట్లాడుతూ చిత్ర బృందాన్ని అభినందించి చిత్రం మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

వర్షాలకు పంట నష్టం కలగకుండా చర్యలు

జిల్లా ప్రత్యేక అధికారి జె.నివాస్

మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి జె.నివాస్

ప్రజాశక్తి-అనకాపల్లి : అకాల వర్షాల మూలంగా పంట నష్టం కలుగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులు జె. నివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ సూచనలను అనుసరించి జిల్లాలో పల్లపు భూముల రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. వరి కోతలు చేపట్టకూడదని, ఉద్యానవన పంటలకు తగు రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. జిల్లాలో రబీలో వరి, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పంట పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాలో జరుగుతున్న జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణం, నాడు నేడు మొదలైన సంక్షేమ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా స్వరూపం, పరిస్థితులు, పంటలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్, సిపిఓ జి రామారావు, మత్స్య శాఖ ఏడి లక్ష్మణరావు, డిఎల్ డిఓ మంజులవాణి, డిఎల్‌పిఓ శిరీష రాణి, పౌరసరఫరాల శాఖ డిఎం శ్రీలత, డిఎస్‌ఓ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

కె.కోటపాడు : ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా వైద్యాధికారులు చొరవ తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జె నివాస్ అన్నారు. శనివారం చౌడువాడ పిహెచ్‌సిని జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని విస్తృతం చేస్తున్నామన్నారు. ఇందుకోసం వైద్యాధికారులను ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు తెలిపారు. పీహెచ్సీల్లో అన్ని రకాల మందులు సిద్ధం చేస్తున్నామని రోగులకు నిర్వహిస్తున్న అన్ని రకాల టెస్టు పీహెచ్సీల్లోనే జరిగేటట్టు చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ హేమంత్ పిహెచ్సి వైద్యాధికారులు సుబ్రహ్మణ్యం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగి ఉండాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

మాట్లాడుతున్న చిల్డ్రన్ క్లబ్ రాష్ట్ర కన్వీనర్ రమాప్రభ

విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగి ఉండాలని చిల్డ్రన్ క్లబ్ రాష్ట్ర కన్వీనర్ రమాప్రభ అన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ అనకాపల్లి ఆధ్వర్యంలో ఆసరా చారిటబుల్ సొసైటీ సహకారంతో సమ్మర్ క్యాంపు 2023 కార్యక్రమం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో శనివారం జరిగింది. పిల్లలు, పెద్దలతో కలిసి చాలా ఉత్సాహపూరితంగా జరిగినది. చిల్డ్రన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ ఎస్ అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమాప్రభ మాట్లాడుతూ నేడు బాలబాలికలు టీవీ, మొబైల్ ఫోన్లతో కాలం గడుపుతూ యాంత్రికంగా తయారవుతున్నారని తెలిపారు. ఒంటరిగా ఉంటూ నేను, నా చదువు, నా అభివృద్ధి అని మాత్రమే ఆలోచిస్తూ సామాజిక స్పృహను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శారీరక దధత్వాన్ని పెంచుకుంటూ ఆరోగ్య పూరిత వాతావరణంలో పదిమందితో కలిసి ఆటపాటల కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వర్మ, ప్రజారోగ్య వేదిక అనకాపల్లి కన్వీనర్ మల్ల చంద్రశేఖర్, జన విజ్ఞాన వేదిక నాయకులు బి.ఉమామహేశ్వరరావు, ఐద్వా నాయకులు బి.ప్రభావతి పాల్గొన్నారు.

బ్రాండిక్స్ సీడ్స్ కంపెనీ కార్మికుల ఆందోళన విరమణ

ప్రజాశక్తి- అచ్యుతాపురం : అచ్యుతాపురం బ్రాండిక్స్‌లోని సీడ్స్ కంపెనీలో రెండు రోజులుగా ఆందోళన చేసిన కార్మికులు శనివారం ఆందోళన విరమించారు. ఉద్యోగుల మధ్య అపార్థాల వలననే ఈ ఆందోళన చేపట్టాల్సి వచ్చిందని, సీడ్స్ కంపెనీ యాజమాన్యం, బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొర స్వామి ఉద్యోగులతో సమావేశం నిర్వహించి వారి సందేహాలన్నింటినీ నివృత్తి చేసి అపార్థాన్ని తొలగించినట్లు యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు. దీనిలో భాగంగా యాజమాన్యానికి ఫ్యాక్టరీని మూసివేసే ఆలోచన లేదని తెలిపింది. ఉద్యోగులు షెడ్యూల్ ప్రకారం ఆదివారం నుండి పనిని కొనసాగించడానికి అంగీకరించారు.

జనసేన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి -మునగపాక రూరల్

ఈ నెల ఏడో తేదీన రాంబిల్లి మండలం వెంకటాపురం జంక్షన్లో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్యాలయాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగేంద్రబాబు ప్రారంభిస్తారని, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలకు అనకాపల్లి బైపాస్ జంక్షన్ నుండి బైక్ ర్యాలీ ద్వారా నాగబాబు ఆహ్వానం పలకడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కె చంద్రమోహన్, సత్యనారాయణ, సరోజిని, కోరుకొండ కాశి పాల్గొన్నారు.

వృద్ధులకు రాయితీలు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : రైళ్లలో సీనియర్ సిటిజన్స్‌కు రద్దు చేసిన రాయితీలను పునరుద్ధరించాలని టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో రాయితీల వల్ల 2665 కోట్లు నష్టం వచ్చిందన్న సాకుతో రాయితీలు రద్దు చేసినట్లు తెలిపారు. కరోనా సమయంలో స్పెషల్ ట్రైన్స్ పేరుతో ప్రయాణికుల ద్వారా రూ.6500 కోట్లు ఆదాయం సంపాదించిందని, సీనియర్ సిటిజన్స్ రాయితీ రద్దు చేయడం వల్ల మరో రూ.2000 కోట్లు అదనపు ఆదాయం సమకూరిందని తెలిపారు. నేటికీ ఈ రాయితీని పునరుద్ధించకపోవడం దుర్మార్గమన్నారు.

జగన్ అసలు సిసలైన పెత్తందారు

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అసలు సిసలైన గజదొంగ, పెత్తందారుడని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తీవ్రంగా ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అబద్ధాలు, హత్యలు, కుంభకోణాలు అనే దిబ్బపై కూర్చొని, జీవితాంతం కోటోరశ్రమ చేసి నిజాయితీగా ఎదిగి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్న సంస్థల నేతలపై దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. జగన్ రెడ్డిపై 31 క్రిమినల్ కేసులు ఉంటే అందులో 24 కేసుల్లో సెక్షన్ 420 కేసులే అని పేర్కొన్నారు. పెత్తందారి లక్షణాలకు నిలువెత్తు రూపం జగన్ రెడ్డి కాదా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డాక్టర్ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కడిమిశెట్టి నరసింగరావు, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, కోట్ని రామకృష్ణ, మల్ల శివన్నారాయణ, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ పంటల ద్వారా అధిక లాభాలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్

ప్రాంతాలవారీగా సీజనల్ పంటలు పండించి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చునని జిల్లా వ్యవసాయ శాఖ ఏడి దాస్ సూచించారు. మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సచివాలయంలో శనివారం పంటలు అధిక దిగుబడులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సులువైన పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడిని సొంతం చేసుకోవచ్చని తెలిపారు. రైతులు కాలానికి అనుగుణంగా పంటలు పండించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకోవచ్చునని సూచించారు. అనంతరం భూ రక్షా పథకం ద్వారా రీ సర్వేలో విడుదలైన పట్టాదారు పాసుబుక్కులను రైతులకు సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జోష్న కుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని అల్లూరి పార్కు

- పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు -నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి

అల్లూరి పార్కు ముఖద్వారం

ప్రజాశక్తి-గొలుగొండ:అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో ఉన్న అల్లూరి సమాధులు, పార్కు అభివృద్ధికి నోచకోలేదు. వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం శోచనీయం. అల్లూరి జయంతి వర్ధంతి సందర్భంగా భారీ సభలు ఏర్పాటు చేసి అమలుకు నోచుకోని హామీలను ప్రకటించడం తప్ప అవి ఆచరణలోకి రాక ఏ విధమైన అభివృద్ధి కూడా ఇక్కడ కానరావడం లేదు. ఈనెల 7న అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం..అల్లూరి సీతారామరాజు సమాధులు ఉన్న పార్క్ అభివృద్ధి విషయంలో నీలి నీడలు అలుము కున్నాయి. పాల కుల నిర్లక్ష్యంతో శిథిల కట్టడంలో దర్శన మిస్తోంది. పార్క్‌ను సందర్శించేందుకు పలువురు పర్యాటకులు కార్తీక మాసం, వేసవి సెలవుల్లో ఎక్కువగా వస్తుంటారు. ఈ ప్రాంతాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతామని నాడు తెలుగుదేశం ప్రభుత్వం, నేడు వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు చొరవతో పార్కు కొంతమేర అభివృద్ధి చెందింది. తర్వాత దానిని పట్టించుకునే నాధుడే లేడు. మూడు సంవత్సరాల క్రితం మంత్రి హోదాలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా నేటికీ నిధులు మంజూరు కాలేదు. పార్కులో సీతారామరాజు, గంటందొర సమాదుల షెడ్లు పైకప్పులు పెచ్చులూడుతున్నాయి. చొప్పగడ్డితో నిర్మించిన షెడ్లు శిథిలమవతున్నాయి,.



శిథిలమైన షెడ్

శిథిలావస్థలో మెట్లు

ఎమ్మెల్యే, ఎంపి రాక

అల్లూరి వర్ధంతి సందర్భంగా ఆదివారం అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీ గొలుగొండ మండలం ఏఎల్‌పురంలోని అల్లూరి పార్కుకు రానున్నారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా ఆయన సమాధులకు నివాళ్లు అర్పించడానికి హాజరవుతున్నారని తెలిసింది.

125 రూపే నాణెం విడుదల చేయాలి

సీతారామరాజు పేరున 125 రూపే నాణెంను విడుదల చేయాలి. పార్లమెంటులో అల్లూరి విగ్రహానికి అనుమతులు ఉన్నా ఎందుకు అవకాశం కల్పించడం లేదు. ఆర్థిక పరంగా ఇబ్బందులు ఉంటే ఎన్ని లక్షలు ఖర్చయినా మా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఖర్చుపెట్టి పార్లమెంట్‌లో విగ్రహం పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. చిత్తశుద్ధి ఉంటే తమకు అనుమతులు ఇవ్వండి.

పడాల వీరభద్రరావు,
అల్లూరి జాతీయ యువజన సంఘం అధ్యక్షులు

పాఠశాల భవనం పరిశీలన

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -కోటవురట్ల:కానరాని నాడు నేడు పనులు పేరుతో మండలంలో అల్లుముయ్యపాలెం గ్రామంలో మండల పరిషత్ పాఠశాల పై ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి అప్పారావు, పలువురు అధికారులు గ్రామంలో పర్యటించి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు.

పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

లింగంపేటలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:లింగంపేట గ్రామ సచివాలయంలో కేడిపేట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్.హరిప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి, సుగర్‌తో పాటు గర్భిణీలకు, కిశోర్ బాలికలకు రక్తహీనత పరీక్షలు, క్యాన్సర్, టిబిలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.జయకృష్ణ, ఎ.ఉమాదేవి, బి.ఐశ్వర్య, ఆశ వర్కర్లు జి.అచ్చితల్లి, ఎన్.మంగతల్లి, డి.మల్లేశ్వమ్మ, వి.కొండతల్లి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యులు

వేసవి శిబిరాలను విజయవంతం చేయాలి

నర్సీపట్నంలో పోస్టర్ విడుదల చేస్తున్న మురళీకృష్ణ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో శాఖా గ్రంధాలయంలో ఈ నెల 8 నుండి వేసవి విజ్ఞాన బడి నిర్వహించనున్నట్టు లైబ్రేరియన్ పి. దమయంతి తెలిపారు. ఈ మేరకు కరపత్రాలు, పోస్టర్స్, బ్యానర్ లను విశ్రాంత గ్రంధాలయాధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విజ్ఞాన బడికి 10నుండి 15 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులను పంపించాలని, ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిబిరంలో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటిం, పేపర్ క్రాఫ్ట్, డాన్స్, డ్రామాలను ఉచితంగా నేర్పిస్తామని తెలిపారు.

పాయకరావుపేట:స్థానిక వైయస్ రాజశేఖర్ రెడ్డి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము ఈనెల 8 నుంచి 11 వరకు సమ్మరు క్లాసులు జరుగుతాయని ఇన్చార్జి గ్రంథాలయ అధికారి వామాల శ్రీనివాసరావు శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. సమ్మర్ క్లాస్‌ల గోడపత్రికలు విడుదల చేశారు.

కోటవురట్ల:గ్రంథాలయాలలో ఈ నెల 8 నుంచి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి అప్పారావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక శాఖ గ్రంథాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కోటవురట్ల: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మర్ క్యాంపెయిన్‌లో భాగంగా లింగాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింగరావు, గొల్లపేట ప్రధానోపాధ్యాయులు జీవన్‌రావులు విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేసవి దృష్ట్యా చిన్నారుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

గొలుగొండ:గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఈ నెల 8 నుండి జూన్ 11 వరకు జరుగు వేసవి విజ్ఞాన శిబిరం బ్రోచర్లను గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజులు ఆవిష్కరించారు.

కశింకోట : కశింకోట శాఖ గ్రంథాలయంలో ఈ నెల 8 నుండి జూన్ 11 తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం అధికారి కె.వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుండి 12 గంటలు వరకు విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

మునగపాక రూరల్ : ఈ నెల 8 నుండి జూన్ 11వ తేదీ వరకు జరిగే వేసవి విజ్ఞాన శిబిరాన్ని (సమ్మర్ క్యాంపు) విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో ఈనెల 8 నుండి జూన్ 11 వరకూ నిర్వహించనున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జనార్ధన్ కోరారు. శనివారం ఆయన వేసవి శిక్షణ తరగతులపై గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. గ్రంథాలయంలో ప్రతీరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరకూ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధా లయ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కె.రంగబాబు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో ప్రచారం

తరగతులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఎంఇఒ

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను శనివారం ఎంపీడీవో సీతారామరాజు, ఎంఈఓ డివిడి ప్రసాద్ పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 1 నుండి ఉదయం 8 నుండి 1 గంట వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. మంచి ఫలితాలు సాధనకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

గొలుగొండ:ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం ఏఎల్‌పురం జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను ఎంపిడిఒ డేవిడ్‌రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

గృహ హక్కు పత్రాలు ఇవ్వాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:సంపూర్ణ గృహ హక్కు పథకం కోసం ఓటిఎస్ చెల్లించిన లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేయాలని మండల ప్రత్యేక అధికారి అరుణ శ్రీ తెలిపారు. శనివారం ఆమె మండల సమావేశం మందిరంలో కార్యదర్శులు, సచివాలయం ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటిఎస్ చెల్లించిన వారికి హక్కు పత్రాలు అందజేయడంతో పాటు, ఎస్‌టిజి సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, తాగునీటి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి అప్పారావు మాట్లాడుతూ, నాడు నేడు పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సచివాలయం ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ జగదీశ్వరరావు, పిఓపిఆర్డి ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

వివాదాలకు తావు లేకుండా సర్వే

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో చేపడుతున్న మలి విడత సమగ్ర భూ సర్వేలో వివాదాలకు తావు లేకుండా చేయాలని తహశీల్దారు జానకమ్మ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆమె శనివారం మాట్లాడుతూ, రైతులతో మమేకమై సర్వే నిర్వహించాలన్నారు. మండలంలో చేపడుతున్న మలి విడత సర్వే గ్రామాలైన బి కె పల్లి, కోటవురట్ల, తంగేడు, లింగాపురం, చౌడువాడ గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇంతవరకు సర్వే పూర్తయిన గ్రామాలకు భూహక్కు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో హంస దేవి, విలేజ్ సర్వేయర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-నక్కపల్లి :నక్కపల్లి లో జగనన్న లే అవుట్ లో హౌసింగ్ డే సందర్భంగా గృహ నిర్మాణ పనులను శనివారం ఎంపిడివో సీతారామరాజు, అధికారులు పరిశీలించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రారంభించిన గహాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు పేమెంట్ మంజూరు విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజు, ఎంఈఓ డివిడి ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్, వ్యకాస నేతలు

ఉపాధి బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, ఉపాధి పథకానికి బడ్జెట్లో నిధులు పెంచాలని, ప్రతి కుటుంబానికి 200రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రోజుకి రూ.500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రూపుకి టెంట్ హౌస్, మెడికల్ కిట్లు, మజ్జిగ ఇవ్వాలన్నారు. 15 రోజులకు ఒకసారి పేమెంట్ ఇచ్చి, ప్రతి సభ్యుడికి పేస్లిప్ ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బాలరాజు పాల్గొన్నారు

విచారణ చేస్తున్న డిఎస్పి ప్రవీణ్ కుమార్

బలిఘట్టంలో డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీలోని బలిఘట్టంలో జరిగిన గొడవలకు సంబంధించి నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి డిఎస్పి కె ప్రవీణ్ కుమార్ శనివారం విచారణ చేపట్టారు. మున్సిపాలిటీలోని బలిఘట్టంలో ఈనెల మూడు, నాలుగు తేదీల్లో జరిగిన మరిడిమాంబ ఉత్సవంలో పెద్ద జాగారంలో గొడవలకు సంబంధించి రెండు కేసులను పట్టణ పోలీసులు నమోదు చేశారు. శనివారం బలిఘట్టం ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన విచారణలో ఆరుగురు బాధితులు, ప్రత్యక్ష సాక్షుల నుంచి సమగ్ర సమాచారాన్ని డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ సేకరించారు. విచారణ కొనసాగుతుందని డిఎస్పి ప్రవీణ్ కుమార్ విలేకరులకు వెల్లడించారు. కాగా బాధితులకు న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు చైతన్య, నేతల నాగేశ్వరరావు, అల్లంపల్లి ఈశ్వరరావు పోలీసు అధికారులను కోరారు. డిఎస్పి వెంట పట్టణ సిఐ నమ్మి గణేష్, ఎస్సై జి.గోవిందరావు, తదితరులు ఉన్నారు.

టెన్త్‌లో విద్యార్థుల విజయఢంకా

శ్రీ ప్రకాష్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి -పాయకరావుపేట:స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ పదో తరగతి విద్యార్థులు టెన్త్ ఫలితాలలో తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్ వి వి ఎస్ మూర్తి తెలిపారు. జి. శ్రీ రామ సంతోషి 592 మార్కులు, పి.భువన ప్రణయ 590, జి.సాత్విక 584, ఎస్.సాత్విక 582, ఎస్. లక్ష్మీ దుర్గ సాయి మణి కుమారి 581 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. 80శాతం పైగా విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని, మాథ్స్, సైన్స్, సోషల్ తదితర సబ్జెక్టులో 100 కి 100 మార్కులు 20శాతం పైగా విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సి హెచ్ వి కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు సీతారాణి, శ్రీనివాస్, తల్లిదండ్రులు అభినందించారు

పది పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత

మాడుగుల: మండలానికి చెందిన విద్యార్థులు 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. మాడుగుల సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన ఎం.నవీన్ అత్యధికంగా 586 మార్కులు సాధించగా, ఇదే పాఠశాలకు చెందిన జి.సంజన 581 మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. మొత్తం 728 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 511 మంది విద్యార్థులు ఉత్తీర్ణత. సాధించారు. శ్రీ శివయ్య పాఠశాలకు చెందిన కె మనికిరన్ 580, జి.సిరి చందన 569 మార్కులు సాధించారు.

కొత్తకోట:రావికమతం మండలంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత కాస్త మెరుగు పడింది.గత మూడేళ్లుగా పదో తరగతి పరీక్షల్లో వెనకబడిన మండలం ఈ ఏడాది సుమారు 68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఒక మోడల్ స్కూల్, కేజీబివి, మరో రెండు ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి. అందులో దొండపూడి పాఠశాలలో 76 శాతం, కొత్తకోట పాఠశాలలో 63 శాతం, టి.అర్జాపురం 62 శాతం ఉత్తీర్ణత సాధించాయి. దొండపూడి పాఠశాలకు చెందిన అడ్డూరి లీలా గణేష్ 578 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉండగా టి.అర్జాపురం పాఠశాలకు చెందిన మణుగుల హేమ లక్ష్మి 572 మార్కులు,కొత్తకోట పాఠశాలకు చెందిన నందారపు కావ్య శ్రీ 568 మార్కులు సాధించారు. రావికమతంలో సిద్ధార్థ హై స్కూల్ కి చెందిన. ఎ.రఘు నాయుడు 579 మార్కులు సాధించాడు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

రాజ్యలక్ష్మి

నిఖిల్‌బాబు

గొలుగొండ:మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 86శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 539 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 462 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ సత్యనారాయణ తెలిపారు. ఏఎల్‌పురం జడ్పీ హైస్కూల్‌కి చెందిన జి.రాజ్యలక్ష్మి, గుండుపాల జడ్పీ హైస్కూల్‌కు చెందిన కె.నిఖిల్‌బాబులు 561 మార్కులతో మండలానికి మొదటి స్థానంలో నిలిచారు. కొత్తమల్లంపేట జడ్పీ హైస్కూల్‌కు చెందిన సాహితీ, ఏ ఎల్ పురం సెయింట్ ఎన్నాన్ ఎ.గాయనీలు 557 మార్కులతో మండలానికి ద్వితీయ స్థానంలో నిలిచారు.

మండలంలో ఏఎల్‌పురం జడ్పీ హైస్కూల్ 94 శాతం ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కేజీబివి 93శాతం, గురుకుల పాఠశాల 86.6 శాతం, కొత్త ఎల్లవరం జడ్పీ హైస్కూల్ 86 శాతం, గుండుపాల జడ్పీ హైస్కూల్ 84శాతం, జోగుంపేట జడ్పీ హైస్కూల్ 82శాతం, చోద్యం జడ్పీ హైస్కూల్ 81 శాతం, కొత్తమల్లంపేట జడ్పీహైస్కూల్ 78శాతం, పాకలపాడు జడ్పీ హైస్కూల్ 74 శాతం, చీడిగుమ్మల జడ్పీ హైస్కూల్ 73 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

సెయింట్ఆన్స్ 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించింది. గొలుగొండ డాక్టర్ బిఆర్.గురుకుల 86.66 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ తెలిపారు. కె.ప్రభాస్‌నాయుడు 516 మార్కులు సాధించాడు.

593 మార్కులతో తనూజ సత్తా

మాకవరపాలెం: మండలంలో గిడుతూరు ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థిని సింగంపల్లి తనుజ 593 మార్కులు సాధించింది. 120మందికి గాను 82 మంది విద్యార్థులు పాసయ్యారు. కొండల అగ్రహారం గ్రామానికి చెందిన సింగంపల్లి తనుజ తల్లి కండక్టర్. తండ్రి అప్పలనాయుడు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ లో సెక్యూరిటీ గార్డ్ గా ఉద్యోగం చేస్తున్నాడు. మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్, కొండల అగ్రహారం సర్పంచ్ పోలిరెడ్డి అచ్చమ్మ, వైసీపీ సీనియర్ నాయకుడు పోలిరెడ్డి రమణ, చిటికెల రమణ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

స్వీటును పెడుతున్న హెచ్ఎం

జెడ్‌పి, మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా
- 591 మార్కులతో ఓంకార్ ప్రథమ స్థానం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలలో నర్సీపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ ఐదు రోడ్ల జంక్షన్ (మెయిన్ స్కూల్), వేములపూడి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొరుప్రోలు ఓంకార్ 591 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. వేములపూడిలోని మోడల్ స్కూల్ విద్యార్థినిలు పి.లలిత, వి.తులసి 588 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో 1944 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వగా 1521 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం రత్నం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఓంకార్

ప్రతిభ చాటిన హైస్కూల్ విద్యార్థులు

కోటవురట్ల:మండల వ్యాప్తంగా టెన్త్ ఫలితాల్లో 82.7 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలో నాలుగు జిల్లా పరిషత్, ఒక గవర్నమెంట్ పాఠశాల, కేజీబీవీ, ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 467 మంది హాజరు కాగా 386 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు ఎస్ మౌనిక 585, నాగ హన్సిక 575, జిల్లా పరిషత్ జల్లూరు పాఠశాల గుడివాడ హేమలత 560, కేజీబీవీ పాఠశాలకు చెందిన పి నందిని 550, పి దీపిక 541, ఏ.రాజ్యలక్ష్మి 533 మార్కులు సాధించారు.మండల విద్యాశాఖ అధికారి అప్పారావు అభినందనలు తెలిపారు.

నక్కపల్లి:మండలంలోని 13 ప్రభుత్వ, ఒక ప్రైవేట్ స్కూల్లో చదివిన 1124 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 663 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 58.9 శాతం ఉత్తీర్ణత వచ్చింది. మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్.వెంకట దుర్గ 580 మార్కులు సాధించి మండల టాపర్ నిలిచాడు. నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.సత్య పావని - 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, జానకయ్య పేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మామిడి వెన్నెల - 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.

రావికమతం:మండలంలో మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో విజయ ఢంకా మోగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే సత్య సునీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో 96 మంది విద్యార్థులకు 92 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లాలో మరుపాక ఆదర్శ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ద్వారపూడి తరుణ్ కుమార్ 578 మార్కులు, తూరుబిల్లి హరిత 575, దొడ్డి యశ్వంత్ కుమార్ 567 మార్కులు సాధించారు. 30 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కే గోవిందు అభినందించారు.

రోలుగుంట:మండలంలో కెజిబివి పాఠశాలలో 38 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎం.దివ్య 575, ఎం.ధనలక్ష్మి 571, ఆర్.మహాలక్ష్మి 553 ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఎనిమిది జిల్లా పరిషత్ పాఠశాలల్లో 426 మంది హాజరు కాగా 280 మంది పాసయ్యారు. రోలుగుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మాకిరెడ్డి లక్ష్మణ్ 577 మార్కులు సాధించినట్లు ఇన్‌చార్జ్ ఎంఇఒ సాయిశైలజ తెలిపారు.